


# నిండియుండుట

**సర్వసృష్టికర్తయైన యెహోవా నామమునకు మహిమ కలుగును గాక !**

**మూలవాక్యం : లూకా : 6: 25** అయ్యో యిప్పుడు **(కడుపు) నిండియున్న వారలారా, మీరాకలిగొందురు.** అయ్యో యిప్పుడు నవ్వుచున్నవారలారా మీరు దుఃఖించి యేడ్తురు.

**ఏమేమి నిండుకున్నాయి?**

1. **కడుపు :**

   **లూకా : 6: 25** అయ్యో యిప్పుడు **(కడుపు) నిండియున్న వారలారా, మీరాకలిగొందురు.** యిప్పుడు అయ్యో నవ్వుచున్నవారలారా మీరు దుఃఖించి యేడ్తురు.

   **ఆరోగ్యంగా ఉండి, ఉపవాసం ఉండగలిగి, ఉండకుండ,ఉపవాసం ఉండేవాళ్లను ఎగతాళి చేసే జ్ఞానులారా మీ**

   **a. కడుపే మీకు దేవుడు :**

   **ఫిలిప్పీ 3:19** నాశనమే వారి అంతము, వారి **కడుపే వారి దేవుడు**; వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైనవాటి యందే మనస్సు నుంచుచున్నారు.

   **b. కడుపుకే మీరు దాసులు :**

   **రోమా 16:18** అట్టి వారు **మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు**; వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు.

   **c. కడుపార తిని :**

   **ద్వితీ 7:18** నేడు నేను నీకాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలను విధులను కట్టడలను నీవు అనుసరింపక **నీ దేవుడైన యెహోవాను మరచి కడుపారతిని**

2. **నోరు :**

   **కీర్తన 71 : 8** నీ కీర్తితోను నీ ప్రభావవర్ణనతోను దినమంతయు **నా నోరు నిండియున్నది.**

3. **గిన్నె :**

   **కీర్తన 23: 5** నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు నూనెతో నా తల అంటియున్నావు **నా గిన్నె నిండి** పొర్లుచున్నది.

4. **హృదయము :**

   **ప్రసంగి 9:3** అందరికిని ఒక్కటే గతి సంభవించును, సూర్యునిక్రింద జరుగువాటన్నిటిలో ఇది బహు దుఃఖ కరము, మరియు నరుల హృదయము చెడుతనముతో నిండియున్నది వారు బ్రదుకుకాలమంతయు వారి **హృదయమందు** వెఱ్ఱితనముండును, తరువాత వారు మృతుల యొద్దకు పోవుదురు ఇదియును దుఃఖకరము.




యిర్మీయా 17:9 హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోర మైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?

a. హృదయానికి నోటికి ఉన్నటు వంటి సంబంధము :

మత్తయి 12:34 సర్పసంతానమా, మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా.

5. చెయ్యి :

కీర్తన 48:10 దేవా, నీ నామము ఎంత గొప్పదో నీ కీర్తియు భూదిగంతములవరకు అంత గొప్పది నీ కుడిచెయ్యి నీతితో నిండియున్నది.

6. దోనె నీళ్ళతో నిండియున్నది :

మార్కు 4:37 అప్పుడు పెద్ద తుపాను రేగి ఆయన యున్న దోనెమీద అలలు కొట్టినందున దోనె నిండిపోయెను.

7. లోయ నీళ్ళతో నిండియున్నది:

2 రాజులు 3:17 యెహోవా సెలవిచ్చునదేమనగా గాలియే గాని వర్షమే గాని రాక పోయినను, మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును.

8. పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియున్నది :

2 రాజులు 6:17 యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థనచేయగా యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషాచుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను.

దేనితో నిండుకోవాలి:

1. కృపతో :

అపో.కా 6:8 స్తెఫను కృపతోను బలముతోను నిండినవాడై ప్రజల మధ్య మహత్కార్యములను గొప్ప సూచక క్రియలను చేయుచుండెను.

2. జ్ఞానముతో :

అపో.కా 6:3 కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి మేము వారిని ఈ పనికి నియమింతుము

3. పరిశుద్ధాత్మతో :

అపో.కా 7 : 55 అయితే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచి యుండుటను చూచి

4. **విశ్వాసముతో :**

**అపో. కా 11: 24** అతడు **పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను** నిండుకొనిన సత్పురుషుడు; బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి.

5. **బలముతోను :**

**అపో.కా 6:8** స్తెఫను కృపతోను **బలముతోను నిండినవాడై** ప్రజల మధ్య మహత్కార్యములను గొప్ప సూచక క్రియలను చేయుచుండెను.

6. **సర్వలోకం ఆయన మహిమతో నిండియున్నది :**

**యెషయా 6:3** వారు సైన్యములకధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; **సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది** అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.

7. **మందిరము ఆయన తేజోమహిమతో నిండియున్నది :**

**యెహెజ్కేలు 44:4** అతడు ఉత్తరపు గుమ్మము మార్గముగా మందిరము ఎదుటికి నన్ను తోడుకొని వచ్చెను. అంతలో **యెహోవా తేజోమహిమతో యెహోవా మందిరము నిండియుండుట చూచి నేను సాగిలపడగా**

**భూమి ఎలా ఉండింది ?**

**ఆది 6:11** భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయియుండెను; **భూలోకము బలాత్కారముతో నిండియుండెను.**

**భూమిని ఎలా మార్చాలి?**

**సంఖ్యా 14:21** అయితే నా జీవముతోడు, **భూమి అంతయు యెహోవా మహిమతో నిండుకొనియుండును.**

**కీర్తన 119:64** యెహోవా, **భూమి నీ కృపతో నిండియున్నది** నీ కట్టడలను నాకు బోధింపుము.

**కీర్తన 72:19** ఆయన మహిమగల నామము నిత్యము స్తుతింపబడును గాక సర్వభూమియు ఆయన మహిమతో నిండియుండును గాక. ఆమేన్ . ఆమేన్.

**హబక్కూకు 3:3** దేవుడు తేమానులోనుండి బయలుదేరుచున్నాడు పరిశుద్ధదేవుడు పారానులో నుండి వేంచేయుచున్నాడు. ఆయన మహిమ ఆకాశమండలమంతటను కనబడుచున్నది **భూమి ఆయన ప్రభావముతో నిండియున్నది.**

**దేనితో నిండియుండకూడదు :**

**లూకా 11: 39** అందుకు ప్రభువిట్లనెను పరిసయ్యులైన మీరు గిన్నెయు పళ్లెమును వెలుపల శుద్ధి చేయుదురు గాని మీ **అంతరంగము దోపుతోను చెడుతనముతోను నిండియున్నది.**

**రోమా 1: 29,30** అట్టివారు సమస్తమైన **దుర్నీతిచేతను, దుష్టత్వముచేతను, లోభముచేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము వైరమనువాటితో నిండినవారై**




**మీరు దేనితో నిండికొనియున్నారు ?**

**ALERTS:**

సామె 27:7 కడుపు నిండినవాడు తేనెపట్టునైనను త్రొక్కి వేయును. ఆకలిగొనినవానికి చేదువస్తువైనను తియ్యగా నుండును.

సామె 30:9 ఎక్కువైనయెడల నేను కడుపు నిండినవాడనై నిన్ను విసర్జించి యెహోవా యెవడని అందునేమో లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో.